నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 05 ఆగస్టు 2025


## జవహర్ నగర్‌లో భారీ వర్షం

# లోతట్టు ప్రాంతాలు జలమయం

**చెరువును తలపిస్తున్న కేఎన్ఆర్ కాలనీ రహదారి**


**చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**



**జవహర్ నగర్ ఆగస్టు 4 (నినాదం ):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కార్పొరేషన్ పరిధిలోని పాపయ్య నగర్, సుక్కమ్మ కుంట, లక్ష్మీనరసింహ కాలనీ, బీరప్ప గడ్డ, వికలాంగుల కాలనీ, సంతోష్ నగర్ ముత్తుస్వామి కాలనీ, మోహన్ రావు కాలనీ, ఆదర్శనగర్, తదితర ప్రాంతాలతో పాటు అంబేద్కర్ నగర్ పరిధిలోని కేఎన్ఆర్ నగర్ కాలనీ, కేఎన్ఆర్ కాలనీ పేస్ టు, గబ్బిలాల పేట నాచారం ఫైర్ విక్టిమ్ కాలనీ, జయశంకర్ కాలనీ, దొండ తోట , ప్రధాన రహదారి దగ్గరలో ఉన్న కేఎన్ఆర్ కాలనీ, తదితర ప్రాంతాలన్నీ సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి జలమయమయ్యాయి. కేఎన్ఆర్ కాలనీలోని ప్రధాన రహదారి చెరువును తలపించేలా రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ సందర్భంగా కేఎన్ఆర్ కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీకి వెళ్లే రహదారి మొత్తం జలమయం కావడంతో ఇండ్లలోకి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని, చిన్నపాటి వర్షానికే కాలనీ మొత్తం వర్షపు నీటితో నిండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన వర్షపునీరును బయటికి వెళ్లేలా మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వర్షపు నీటితో పాటు డ్రైనేజీ మురుగునీరు వాసనతో భరింప లేకుండా ఉన్నామని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వర్షపునీటిని మురుగునీటిని బయటకు పంపే మార్గాన్ని త్వరగా పూర్తిచేయాలని కోరారు. డ్రైనేజీకి అవుట్లెట్ లేక డ్రైనేజీ నీరంతా నిల్వ ఉండడంతో రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. అసలే వర్షాకాలం ఆపై సీజనల్ వ్యాధులు ప్రభలే కాలం, అధికారులు ఇకనైనా స్పందించి సమస్యను తీర్చాలని మున్సిపల్ అధికారులను కోరారు. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉన్న నోబుల్ స్కూల్ దగ్గర్లోని కేఎన్ఆర్ కమాన్ వద్ద ఉన్న వర్షపు నీరు బయటకు పోలేక నిత్యం అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని, స్కూల్ విద్యార్థులకు నీళ్లలో నడవలేక ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సిద్ధార్థ నగర్ కాలనీలో పోచమ్మ అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట

**ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి**



**కీసర, ఆగస్టు 04, (నినాదం):** కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సిద్ధార్థ నగర్ కాలనిలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఎంఎల్ఏ కంటెస్టెడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మాయిగుడ మున్సిపాలిటీ ప్రజలందరు అష్ట ఐశ్వర్యలతో కాలని వాసులు ఆయువు ఆరోగ్యలతో ఎప్పుడు సంతోషంగా ఉండాలని కోరుకుంటు ఆ దేవి ఆశీస్సులతో విగ్రహాన్ని విరాళంగా ఇచ్చె విధంగా నన్ను ఆశీర్వదించిన పోచమ్మ తల్లికి మరొక్కమారు భక్తీతో నమస్కరించుకుంటునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గాలి సంపత్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, బిలకంటి ధర్మేందర్, మున్సిపాలిటీ కార్యవర్గ సభ్యులమడు, భూత్ అధ్యక్షుడు చక్రపాణి, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందడం జరిగింది.

## గణేష్ ఉత్సవాలు భక్తిభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలి



**మహేశ్వరం, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** మైసిగండి నూతనంగా ఎన్నికైన గణేష్ ఉత్సవ కమిటీని సన్మానిస్తున్న భగవాన్ ఫౌండేషన్ ఛైర్మన్ దూదు చౌహాన్,టి పి సి సి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. మైసిగండి లో సోమవారం మైసిగండి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సమక్షం లో సమావేశం నిర్వహించి నూతనంగా కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఛైర్మన్ గా సభవత్ వినోద్ నాయక్, వైస్ ఛైర్మన్ గా జరుపుల నరేష్ నాయక్,ప్రధాన కార్యదర్శి సభవత్ రాము నాయక్, కార్యదర్శి విస్లావత్ సుధీర్ నాయక్ కోశాధికారి గా కేతావత్ తులసిరామ్ నాయక్ ను 10 మంది కార్యవర్గ సభ్యులు గా గ్రామ పెద్దలను ముఖ్య సలహా దారులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చందాలు చేయని గ్రామంగా మైసిగండి కి పేరుందని గత ముప్పై సంవత్సరాలుగా జిల్లాలో వైభవంగా గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయని లడ్డు ధర కూడా ఎక్కువ మొత్తం లో పలుకుతుందని చందాలు చేసి ఒకరిని ఇబ్బంది పెట్టె తత్త్వం మైసిగండి ప్రజలకు లేనందుకు సంతోషపడుతున్నానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు గణేష్ పండుగ ను ఐకమత్యం తో అందరూ కొత్త బట్టలతో పూజా పునస్కారాలతో కలిసికట్టుగా ఒకే రోజు నిమజ్జనం చేసి పండుగ వాతావరణం మైసిగండి లో ఉంటుందని మైసిగండి ఐకమత్యం అందరికీ ఆదర్శం అని అన్నారు నూతనంగా ఎన్నికైన గణేష్ ఉత్సవ కమిటీ నాయకులతో కలిసి శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు వారికీ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది గణేష్ ఉత్సవ కమిటీ వారు గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని దానికి మా సహకారం ఉంటుందని సూచించారు ఈ సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ ఛైర్మన్ కేతావత్ హీరాసింగ్ నాయక్ ను, ఉపాధ్యక్షులు సభవత్ రామునాయక్ ను, సభవత్ యాదగిరి నాయక్ ను పాత కమిటీ సభ్యులను సన్మానించారు.గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, సీనియర్ నాయకులు జహార్ లాల్ నాయక్, మాజీ ఛైర్మన్ .హీరాసింగ్ నాయక్, తులసిరామ్ యాదగిరి పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో మంచి మార్పు

**-పేద విద్యార్థులకు అండగా పాడి ఉదయ్**



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం):** మంచి విద్యతోనే సమాజంలో మార్పు మొదలవుతుందని ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే సత్ఫలితాలు వస్తాయని దీనితో వారి బంగారు భవిష్యత్తు బాగుంటుందని యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం తన సొంత నిధులతో నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్లు అందిస్తూ వారిలో ఆత్మస్థైరాన్ని నింపుతున్న గొప్ప మానవతావాది ఉదయ్ నందన్ రెడ్డి. అందులో భాగంగా సోమవారం వీణవంక గ్రామంలో నిరుపేద విద్యార్థులకు చదువు ఆర్థిక భారం కావద్దు అనే సంకల్పంతో వీణవంక లో 100% అక్షరాస్యత సాధించాలని, విద్య ద్వారా పొందిన విజ్ఞానం ప్రపంచ స్థాయికి వెళ్తారని నమ్మిన వ్యక్తి పాడి ఉదయ్ నందన్ రెడ్డి. అలాంటి వ్యక్తి తాను పుట్టిన వీణవంక గ్రామంలో నిరుపేద కుటుంబంలో తల్లి లేదా తండ్రి చనిపోయి ఆర్థికభారంతో బాధపడుతున్న కుటుంబంలోని నిరుపేద విద్యార్థుల కుటుంబాలకి మంచి నాణ్యమైన విద్యా అందించాలని మంచి ఉద్దేశంతో 220 మంది అనాథ,నిరుపేద విద్యార్థులకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి నెలకి 1000 చొప్పున ఆర్థిక సాయం అందించే దానిలో భాగంగా రెండు నెలల స్కాలర్షిప్లలను తన సిబ్బంది ద్వారా మొత్తం 2000 రూపాయల చొప్పున 4,40,000/- రూపాయల స్కాలర్షిప్ లను విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ఉన్నత భవిష్యత్తు కోసం మంచి నాణ్యమైన విద్యను వారి ట్యూషన్ ఫీజు, బుక్స్, పెన్స్ ఇతర స్టడీ మెటీరియల్ కోసం వీణవంక గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాలలోని విద్యార్థులకి అందించాలని గొప్ప లక్ష్యంతో ప్రతినెల విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందిస్తున్నారు. ఈ స్కాలర్షిప్స్ ను విద్యార్థులు వారి యొక్క చదువుల కోసం వినియోగించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్ విభాగం వీణవంక మండల బ్రైట్ లైఫ్ కో-ఆర్డినేటర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

## భం భం భోలే..! హర హర మహాదేవ




**జిన్నారం ఆగస్టు 4 (నినాదం):** శ్రావణ మాసం పురస్కరించుకుని పటాన్‌చెరులో నిర్వహించిన బోల్ భం కావడి యాత్ర కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మరియు మహాప్రసాదాన్ని వితరణ చేశారు. శ్రావణ మాసం ఆరంభాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలోని అల్విన్ కాలనీలో ఒడిశా వాసుల ఆధ్వర్యంలో శివనామస్మరణతో నిండిన బోల్ భం కావడి యాత్ర నిర్వహించబడింది. ఈ యాత్ర భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది.ఇంద్రేశం గ్రామంలోని శివాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఆలయ ఘంటాధ్వనులు, భజనలు, డప్పులు, శంఖనాదాలతో సాగింది. భక్తులు భం భం భోలే... హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివుని నామస్మరణలో పాల్గొన్నారు. పవిత్ర గంగ జలాన్ని మోస్తూ, కావడిని భుజాన వేసుకుని అల్విన్ కాలనీ శివాలయం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ.... పటాన్‌చెరు అనేది మినీ ఇండియా లాంటిది, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ ఐక్యతతో నివసిస్తున్నారు. శ్రావణ మాసం కాలంలో ఒడిశా వాసులు భక్తితో నిర్వహించిన ఈ బోల్ భం కావడి యాత్ర ఎంతో పవిత్రతను ప్రతిబింబిస్తోంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది, అని తెలిపారు.ఈ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఒడిశా సంఘ సభ్యులు, స్వయంసేవకులు, యువతకు స్థానికులు అభినందనలు తెలిపారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



**జిన్నారం ఆగస్టు 4 (నినాదం ) :** తెల్లా పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక అతిథిగా హాజ రై, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ... పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సమృద్ధి చేకూరాలని ప్రార్థిస్తూ ఇలాం టి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజం లో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ భక్తితో పాటు దైవ భక్తి అవసరం



**అల్వాల్, ఆగస్టు 4 (నినాదం న్యూస్) :** శ్రావణమాసం పురస్కరించుకొని అల్వాల్ లక్ష్మీ నగర్ కాలనీకి చెం దిన సూక్ష్మ కళాకారుడు మైక్రో చిత్రకారుడు పు న ప్రదీప్ కుమా ర్ శ్రీ ఉమా చందమామహేశ్వర దేవాలయంలో పెద్ద శ్రీధర్ గారి ఆధ్వర్యంలో సూక్ష్మ శివలింగం. బియ్యపు గింజపై శివలింగం దర్శనం ప్రదర్శనకు పెట్టి ప్రతి భను చాటాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజ లకు శ్రావణమాస శుభాకాంక్షలు వెల్లడిస్తూ ప్రజలంతా సుఖశాంతు లతో వర్ధిల్లాలి ఆకాంక్షించాడు

## కుత్బుల్లాపూర్ భారీ వర్షం

**జలమయంగా మారిన రోడ్లు**

**ఇబ్బందుల్లో వాహనదారులు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం) :** సోమవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు కుత్బుల్లా పూర్ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతల్లో గంటలుగా భారీ వర్షం కురిసింది. సుమారుగా నాలుగు సెంటీమీటర్ల వర్షపా తం నమోదైన ఎట్లు తెలిసింది. అతి భారీ వర్షం కురవడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమై చెరువులను తలపించాయి. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాలలో కళాశాలలో వదిలే సమయం కావడంతో ఈ అతి భారీ వర్షం మూలంగా విద్యా ర్థులు అనేక ఇబ్బందులకు గురైనారు. అందులో భాగంగా గాజుల రామారం చిత్తారమ్మ దేవాలయం వద్ద భారీ వర్షానికి రోడ్డంతా జలమయమైంది. దీంతో అటుగా వెళు తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండా లని అధికారులు ప్రజలకు హెచ్చరికలు సూచనలు చేశారు. అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని తెలిపారు.

## బాలికల కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించాలి


**-బేగరి అరుణ్ కుమార్ డిమాండ్**



**చేవెళ్ల ఆగస్టు 04(నినాదం):-** బాలికల కళాశాల వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించా లని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యద ర్శి బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎస్సీ స్కూల్ బాలికల వసతి గృహాన్ని సందర్శిం చి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచిన నేటికీ కళాశాల ఎస్సీ బాలికల హాస్టల్ను ప్రారంభించకుండా ఎస్సీ స్కూల్ బాలికల హాస్టల్‌లో కళాశాల విద్యార్థులకు వసతి కల్పించారని అన్నారు. కళాశాల హాస్టల్ ప్రారంభించని హాస్టల్ వార్డెన్ను, ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటేని సస్పెండ్ చేయాలన్నారు.

## సొసైటీలో ఉన్న ప్రతి సంఘానికి రూ.10 వేల డివిడెంట్లు ఇవ్వాలి

**నాగారం మాజీ ఛైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి**



**కీసర, ఆగస్టు 04, (నినాదం):** కీసర మండలం, నాగారంలో మహిళా సంఘాలను స్నేహ మహిళా సొసైటీ కీసరలో 2018 వరకు కొనసాగించడం జరిగింది, తదనంతరం ఏరియా బ్యాంక్ లకు సంఘాలను మార్చుకోవడం జరిగింది, స్నేహ సొసైటీలో ఉన్న ప్రతి సంఘానికి సొసైటీ లాభాలను10 వేల రూపాయల చొప్పున డివిడెంట్లు ఇవ్వాలని సొసైటీ గతంలో తీర్మానం చేసింది కని నాగారం, రాంపల్లిలో ఉన్న సంఘాలకు ఎటువంటి డిబిడెంట్లు ఇప్పటివరకు ఇవ్వడం జరగలేదు. సంఘాల అభ్యర్థన మేరకు నాగారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి స్పందించి తక్షణం దీన్ని పై అధికారులకు జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ విషయం వివరించి వెంటనే వీరికి రావాల్సిన బకాయిలను చెల్లించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజీ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, జోరుక కృష్ణవేణి, విజయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో కిసాన్ డబ్బులు జమ



**చేవెళ్ల ఆగస్టు 04( నినాదం):-** రైతుల ఖాతాలో పిఎం కిసాన్ డ బ్బులను ప్రధాన మంత్రి మోడీ విడుదల చేశారని, చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు అతేల్లి అనంతరెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరుల సమావేశంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అత్తేల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ దేశ దేశవ్యాప్తంగా అర్హత కలిగిన రైతులకు పిఎంకిసాన్ కింద ఉన్న 11కోట్ల రైతుల ఖాతాలో కి 2.2 లక్షల కోట్ల రూపాయలను విడుదల చేశారన్నారు.రైతుల అభ్యున్నతికి పథకం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 6000 ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.ఈ మొత్తం 2,000 చొప్పున మూడు వాయిదాలలో నేరుగా రైతు ఖాతాలో జమ అవుతుందాని ఇది రైతుల పట్ల మోడీకి ఉన్న ప్రేమ అన్నారు. ప్రధాని మోడీకి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

## మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలి

**మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి**

**సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్**



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం):** మున్నూరు కాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని ,మున్నూరు కాపులు విద్య ,ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ,ఆవశ్యకత ఎంతైనా ఉందని మున్నూరుకాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఏ బూసి శ్రీనివాస్ ఎన్నిక కాగా, సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఏ బూసి శ్రీనివాస్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల సంఖ్య ప్రభుత్వ లెక్కల ప్రకారం మిగతా కులాలతో పోలిస్తే అత్యధికంగా ఉందన్నారు. అయినా అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా చిన్న చూపు చూడడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఖ్యాపరంగా తమకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా అన్ని పార్టీలు మున్నూరు కాపు కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్నూరు కాపులు తమ పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. మున్నూరు కాపులు అందరూ ఐకమత్యంతో ఉంటే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు ఏ బూసి రమేష్, పొనగంటి కుమారస్వామి, ఏ బూసి రాజు, పొనగంటి శ్రీధర్, ఏ బూసి శ్రీనివాస్, హను మాండ్ల రమేష్, ఏ బూసి శ్రీనివాస్ పల్లె, ఏ బూసి విశ్వంధర్, సకినేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ఎండోస్మెంట్ ల్యాండ్స్, కమ్యూనిటీ హాల్స్, బాచుపల్లి లోని కౌసల్య కాలనీ లో భూముల కబ్జా, గాజులరామారం లోని టి ఎస్ ఐ ఐ సి కి చెందిన భూములు, దుండిగల్ మున్సిపాలిటీ, బహదూర్ పల్లి, డి. పోచంపల్లి, కైసర్ నగర్, నిజాంపేట్, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్ లలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు, బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. నీటి సమస్య పరిష్కరించాలని వినతి పత్రంలో కులం హనుమంత రెడ్డి వివరించారు.మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ మహా సంపర్క్ అభియాన్



**జిన్నారం ఆగస్టు 4 (నినాదం):** మండల కేంద్రం జిన్నారంలో బీజేపీ నాయకులు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని సోమ వారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు 37వ బూత్ లో ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి పనులను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వంగేటి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను, జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు డీ రమేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సుధాకర్, పల్నాటి శ్రీనివాస్, మద్దూరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి రమణ సింగ్, మండల ఉపాధ్యక్షుడు మహేశ్‌యాదవ్, శంకర్, బుక్క భిక్షపతి, పాతూరి లక్ష్మణ్, సీహెచ్ అశోక్, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

